జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 23 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 4

# ప్రజా రవాణా వ్యవస్థకు నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలు

- ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన పడాల్సిన అవసరం లేదు పూర్తి రక్షణ కల్పిస్తాం
- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వ, ప్రవేటు ఆస్తులకు, ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) నష్టం కలిగించడం తీవ్రమైన నేరంమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన,భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులు పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. అదే విదంగా

మిగతా 2 లో...



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలి

- జూన్ మొదటి వారానికి బైపాస్–కేబుల్ బ్రిడ్జ్ మధ్య రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి
- మొక్కజొన్న 2.17 లక్షల టన్నులు, వరి 2,37,500 టన్నుల కొనుగోళ్లు లక్ష్యంగా వేగవంతం చేయాలి
- 92 కోట్లతో 20 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్ ప్రతిపాదనలు – 50 శాతం కేంద్ర నిధుల సమీకరణకు చర్యలు
- ఎస్టీపీ, యూజీడీ, రోప్‌వే అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.పౌర సరఫరాలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, పంటల కొనుగోలు,మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రగతి, ఖమ్మం నగర కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పంటల కొనుగోళ్లు, నగర అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారానికి

మిగతా 2 లో...

# రైతు పక్షపాతి మన ప్రభుత్వం



- సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్
- ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం నేలకొండపల్లిలో నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు.

### ››› అన్నదాతకు అండగా నిర్ణయాలు

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. నాడు వరి వేస్తే ఉరి అన్న పాలకులకు భిన్నంగా

మిగతా 2 లో...

# జేఈఈ మెయిన్స్ లో లహరికి ఆల్ ఇండియా 50 వ ర్యాంకు

- అభినందించిన సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు
- సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు
- రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్



**బోనకల్, ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికొండ రామకృష్ణ నాగరాణి ల, కుమార్తె వట్టికొండ లహరి జేఈఈ మెయిన్స్లో ఆలిండియా 50వ ర్యాంకు సాధించింది. లహరి ఖమ్మం

మిగతా 2 లో...

# వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి... మంత్రి తుమ్మల

- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా
- కలెక్టర్లతో,టన్నెల్ పనులను పరిశీలించిన తుమ్మల



**సత్తుపల్లి ఏప్రిల్22(ప్రజా జ్యోతి)** సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార ,చేనేత,జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అంకిత్ లతో కలిసి మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కింద టన్నెల్ పనులను పరిశీలించి,ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సంబంధిత అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామాలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన సత్తుపల్లి ట్రంకు కాలువల పనులను వేగవతం చేసి,రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనెల్ 3పంపు హౌస్ లో

మిగతా 2 లో...

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలి

(మొదటి పేజీ తరువాయి...)

బైపాస్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని,చిన్న గ్యాప్ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఖమ్మం నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం,క్రీడాకారుల వసతి గృహాలు, అతిథి గృహం, కన్వెన్షన్ హాల్ వంటి సదుపాయాలతో 20 ఎకరాల్లో 92కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కనీసం 50 శాతం కేంద్ర నిధులు సమీకరించేలా చర్యలు తీసుకోవాలని, 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.సింథటిక్ రన్నింగ్ ట్రాక్ అత్యున్నత నాణ్యతతో నిర్మించబడిందని, దానికి సరైన నిర్వహణ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే క్రీడా కార్యక్రమాలు ప్రారంభించా లని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్ డివైడర్ అధిక స్థలం ఆక్రమిస్తోందని, భవిష్యత్తులో మార్పులు చేయాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణంలో వర్షాల వల్ల పనులు ఆగకుండా అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, ఈ నెలలో బేస్‌మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పంటల కొనుగోళ్లు సమాంతరంగా జరగాలని,మార్కెట్ కాంపౌండ్ వాల్, మిగిలిన షెడ్లు ఈ నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,సోలార్ పవర్ వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, విక్రయం అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. వరదల సమయంలో మార్కెట్‌లో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంటల కొనుగోళ్లపై మంత్రి మాట్లాడుతూ ఏ కేంద్రంలోనూ గన్నీ బ్యాగుల కొరత రాకూడదని,అవసరమైన చోట అదనపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పీఏసీఎస్‌లలో డిమాండ్ మేరకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిల్వ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని,ఇతర జిల్లాలతో సమన్వయం చేసుకుని వరి తరలింపులు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశించారు.ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండగా 2.17 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 39 వేల టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు.జిల్లాలో 72 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోళ్లకు 308 కేంద్రాలు ప్రతిపాదించగా, 240 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. 45 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.టీయూఎఫ్ఐడీసీ క్రింద 66 పనులు మంజూరు కాగా 63 పూర్తయ్యాయని, మిగిలిన 3 పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సింథటిక్ ట్రాక్‌ను 5 లేయర్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించామని చెప్పారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్డు, డివైడర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు.ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మార్కెట్ అభివృద్ధి పనులు జూలై చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మే నెలలో వేగంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి మన ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి...)

, నేడు సన్న వడ్ల సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. రైతులు పండించిన పంటను విక్రయించిన వెంటనే, ఆలస్యం లేకుండా వారి ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని వివరించారు.

### ››› మాట నిలబెట్టుకున్న రేవంత్ సర్కార్

ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నెరవేరుస్తోందని పొంగులేటి స్పష్టం చేశారు. గత పాలకులు ఐదేళ్లలో చేయలేని రుణమాఫీని, తమ ప్రభుత్వం కేవలం ఆరు నెలల్లోనే రూ. 21 వేల కోట్లు విడుదల చేసి 25 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసిందని గుర్తు చేశారు. గతంలో రైతు బంధు కింద రూ. 10 వేలు అందిస్తే, ప్రస్తుతం రైతు భరోసా ద్వారా రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు.

### ››› విస్తృతంగా గోదాముల నిర్మాణం

రైతులు పండించిన పంటను భద్రపరుచుకునేందుకు వీలుగా రాష్ట్రంలో గోదాముల సామర్థ్యాన్ని 200 శాతం మేర పెంచేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రైవేటు రంగానికి దీటుగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కోల్డ్ స్టోరేజీలను నిర్మించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలను అప్పుల భారం ఉన్నప్పటికీ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో లహరికి ఆల్ ఇండియా 50 వ ర్యాంకు

(మొదటి పేజీ తరువాయి...)

శ్రీ చైతన్య కాలేజీలో చదివి జై ఈ ఈ మెయిన్స్ 2026 సంవత్సరములో ఆల్ ఇండియా 50వ ర్యాంకు సాధించడం పట్ల సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ మాట్లాడుతూ.. లహరి ముందు ముందు మరెన్నో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ,ఇంతటి ప్రతిభ సాధించిన లహరి రావినూతల గ్రామస్తులకు ఆదర్శంగా నిలవాలని, ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం పట్ల లహరి నీ అభినందించారు. లహరి ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం పట్ల కృషిచేసిన లహరి తల్లిదండ్రులకు నాయకులు అభినందించారు. అనంతరం లహరికి నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావినూతల ఉప సర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు జోనిబోయిన గురవయ్య, సిపిఎం 1,2వ శాఖ శాఖ కార్యదర్శిలు కొంగర గోపి, మంద వీరభద్రం, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు షేక్ నన్నుసాహెబ్, మండల కమిటీ సభ్యులు నరేష్ ఉన్నారు.

## ప్రజా రవాణా వ్యవస్థకు నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

బస్సులకు, ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమ్మె పేరుతో బస్సులపై రాళ్లు రువ్వడం, వాటిని ధ్వంసం చేయడం వంటి ఘటనలపై పోలీస్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

## వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి... మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామన్నారు. టెర్మినల్ కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనులు,చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. గోదావరి వరదలు వచ్చేలోపు టెర్మినల్ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు ఐదు నుంచి పది వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు. మే నెల ఆఖరిలోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ పనులను పూర్తి చేయాలని వర్షాకాలయానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆర్ స్ట్రక్చర్ నిర్మాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు కాల్వ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవునా 1.46 లక్షల ఎకరాలు ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందని,మొత్తం రూ.. 700 కోట్లు అంచనా వేయడంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు 600 కోట్లు విలువైన పనులు పూర్తయ్యాయని,ఇంకా మిగిలిన భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్ట్ కేసులు,లేదా భూ సంబంధిత సమస్యలు కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్లకు దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలుపుదల చేయటం, సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయతో సమస్యల పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూసేకరణలో కొన్ని సమస్యలు అవసరమైతే అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ,వాటికి త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసులు కారణంగా ఒక కిలో మీటర్ కాల్వ పనులు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ,పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని వివరించారు. ఒక కిలోమీటర్ పనులకు వేలకోట్లు వెచ్చించి, జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. యాతాలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకొని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్ ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపర్డెంట్,ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బంది నియమించి, రాత్రింబవళ్లు పనిచేసే ఈ సీజన్లోనే నీరు అందించేలా తీసుకోవాలని అన్నారు. కాల్వ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జున సాగర్ జలాలు అందకపోయినా వైరా, తల్లాడ,కల్లూరు,పెనుబల్లి మండలాలలో గోదావరి జలాలను మళ్ళించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంకు కాలువ ద్వారా వేంసూర్, దమ్మపేట మండలాలు కూడా నిరంజన్ అవకాశమందు అన్నారు. నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించవచ్చు అని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని,మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్ లు వినియోగించి,గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లో 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. పాలేరు ప్రాంతానికి గోదావరి జరాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని,దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,ఏసిపి వసుంధర డాక్టర్ మట్టా దయానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జిల్లా ప్రతినిధులు, జిల్లాల ఇంజనీరింగ్,ఇరిగేషన్, పోలీస్,ఫారెస్ట్ అధికారు లు ఉన్నారు.



## రొట్టమాకురేవులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ మోతి వీరస్వామి



**కారేపల్లి, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రొట్టమాకురేవు గ్రామంలో సర్పంచ్ వీసం మోతి వీరస్వామి బుధవారం రొట్టమాకురేవు 8 వార్డు ఇరుప నరసింహారావు,ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ తో కలిసి మంచినీటి చల్లివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మండుటెండల్లో రహదారిపై వెళ్లేవారు, గ్రామ ప్రజల దాహార్తిని తీరటం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ గ్రామం మీదుగా 10 గ్రామాల ప్రజలు సింగరేణి మండల కేంద్రానికి రోజువారి పనుల కోసం వస్తూ వెళ్తూ ఉంటారు అందుకు పాదచారులకు మంచినీటి సమస్యలు లేకుండా ఉండుటకు వేసవికాలంలో మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని సర్పంచ్ అన్నారు. సర్పంచ్ కి ఈ గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేశార. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరావు, గ్రామపంచాయతీ సెక్రెటరీ ఈసం రవికుమార్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు అడగోడ ఐలయ్య, బొర్రా స్వామి, ఇరప రామకృష్ణ, సోలం రాజేష్, ఇరుప శ్రీనివాస్ ఇరప వెంకటేశ్వర్లు, తాటి నాగేశ్వరరావు గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్
- రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లాఅధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కరించాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు



**సత్తుపల్లి ఏప్రిల్22(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి,సమ్మెను విరమింపజేసి రాష్ట్రంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆది నారాయణ డిమాండ్ చేశారు.సత్తుపల్లిలో ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఐ పార్టీ మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరించి 55 రోజులు జరిగిన సమ్మెలో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆ కాలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లు పునరుద్ధరిస్తామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇంకా కార్మికులను పట్టించుకోకపోవడం వల్ల గత్యంతరం లేని పరిస్థితిలో సమ్మె చేయవలసి వస్తుందని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె లేకుండా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అత్యంత బాధ్యతగా భద్రతతో కూడిన ప్రజా రవాణా చేస్తున్న ఆర్టీసీ సంస్థ పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం మంచిది కాదని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె డిమాండ్లు పరిష్కారం చేసి సమ్మెనునిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమల్ల యోబు, సిపిఐ టౌన్ కమిటీ సభ్యులు ఎర్రజల రాజశేఖర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టి.తిరుపతయ్య, రామకృష్ణ,సతీష్, మల్లికార్జునరావు,వెంకటయ్య,నాగరాజు సుధాకర్, రాంబాబు 500 మంది పైగా ఆర్టీసీ కార్మికుల పాల్గొన్నారు.

## మహిళలకు చేయూతగా పెరటి కోళ్లు... ఏఎంసి ఆనంద్



**సత్తుపల్లి ఏప్రిల్22(ప్రజా జ్యోతి)**పెరటి కోళ్లతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, కుటుంబానికి చేదోడుగా వాదోడిగా ఉండి, అభివృద్ధిలో ముందుండాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని యాతాలకుంట గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఐఎఫ్ఎస్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెరటి కోళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి,నిరుపేదల అభివృద్ధికి చేయూతగా ఉంటుందని, డ్వాక్రా మహిళలను అభివృద్ధి చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని, అన్ని విధాల సత్తుపల్లి శాసన సభ్యురాలు అండగా ఉంటున్నారని, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెరటి కోళ్ల ద్వారా పాడి సంపద పెరుగుతుందని, ఒక్కొక్క కోడి 100 గుడ్లు వరకు పెడుతుందని, పది రోజులు గ్యాప్ ఇచ్చి మళ్లీ గుడ్లు పెట్టడం మొదలు పెడుతుందని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శ్రీరామ్, డిపిఎం శ్రీనివాస్, సర్పంచ్ తాటి ఈశ్వరి, ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, జ్యోతి ప్రసన్న,శ్రీనివాస్,సీసీలు పాల్,రామారావు,మోహన్ కృష్ణ,సాయి లీల,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పేరువంచ సర్పంచ్ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం

- కల్లూరు ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన యువ నాయకులు





**కల్లూరు, ఏప్రిల్ 22:** ప్రజా జ్యోతి పేరువంచ గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని యువ నాయకుడు పరిమి భరత్ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆదర్శ పుణ్య దంపతులైన నిర్మల మోహన్ రెడ్డి దంపతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుని దీవెనలు, గ్రామ ప్రజల ఆశీస్సులు వారిపై ప్రతి నిత్యం ఉండాలని ఆకాంక్షిస్తూ కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ దంపతుల సేవాస్ఫూర్తిని కొనసాగిస్తూ వారి వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట ఉపేంద్ర, వనమా వెంకటేశ్వరావు (మిల్లు శ్రీను)తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణలపై మున్సి పాలిటీ ఉక్కుపాదం

- 7 రోజుల్లో తొలగించాలని అల్టిమేటం, లేదంటే ఫైన్ మరియు చట్టపరమైన చర్యలు

**కల్లూరు, ఏప్రిల్ 22:** ప్రజా జ్యోతి కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి వెంట డ్రైన్‌ను దాటి రోడ్డు మీదికి విస్తరించిన రేకుల షేడ్స్, తోపుడు బండ్లు, అనుమతి లేని ప్రచార బోర్డులను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ దుకాణ యజమానులకు విజ్ఞప్తి చేశారు. పాదాచారుల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుండటంతో మున్సిపాలిటీ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై 200 మంది షాప్ యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసు అందిన 7 రోజుల్లోగా ఆక్రమణలను యజమానులే స్వయంగా తొలగించుకోవాలని మున్సిపల్ మేనేజర్ నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. గడువులోగా తొలగించకుంటే మున్సిపల్ సిబ్బందితో తొలగించడంతో పాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులకు మున్సిపాలిటీ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి లేని బోర్డులను సిబ్బంది తొలగించి, మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాగేశ్వర్ రావు తెలిపారు. ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని అధికారులు గుర్తుచేశారు.



## అధిక ఉష్ణోగ్రతల పట్ల అప్రమత్తంగా ఉండండి సర్పంచ్ దొడ్డా అమ్ములు



**సత్తుపల్లి ఏప్రిల్22(ప్రజా జ్యోతి)**అధిక ఉష్ణోగ్రతల పట్ల, ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) అన్నారు. బుధవారం బేతుపల్లి లో ఉపాధి కూలీ పనులు చేస్తున్న కూలీలకు ఆయన టెంటు,కూల్ వాటర్,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా,ఎండ వేడిమి నుండి జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయాన్నే పని మొదలు పెట్టుకోవాలని, ఎండలు పెరిగితే జాగ్రత్తలు తీసుకోవాలని,మంచి నీటిని ఎక్కువగా తీసుకొని, శరీరాన్ని డిహైడ్రేషన్ కాకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

## వేంసూరు ఏఎస్ఐ నాగేశ్వరరావు కు ఉత్తమ సేవా పురస్కారం



**వేంసూర్ ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి** వేంసూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావుకు ఉత్తమ సేవా పథకం పురస్కారం లభించింది... గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావుకు ఈ పురస్కారం లభించింది. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ సేవా పథకం పురస్కారం అందుకున్న ఏఎస్ఐ నాగేశ్వరావు ను ఎస్సై కవిత తర సిబ్బంది అభినందించారు.

కల్లూరుకు ఈ సి ఆర్ అవార్డుల పంట

## నాలుగు ప్రభుత్వ పాఠశాలలు సత్తా ఎంఈఓ



**కల్లూరు, ఏప్రిల్ 22 :** ప్రజా జ్యోతికల్లూరు మండలం ప్రభుత్వ పాఠశాలలకు ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో అరుదైన గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమం లో భాగంగా మండలానికి ఒకేసారి నాలుగు అవార్డులు దక్కడం విశేషం. బెస్ట్ స్కూల్‌గా ఎం పి పి ఎస్ వెన్నవెల్లి ఎంపిక కాగా, ప్రతిభ కనబర్చిన పాఠశాలలుగా ఎం పి యు పి ఎస్ పెద్దకోరుకోండి, ఎం పి యు పి ఎస్ రఘునాథభంజర, ఎంపీపీ ఎస్ చిన్నకోరుకోండి గుర్తింపు పొందాయి. ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఒకే మండలానికి నాలుగు అవార్డులు రావడం గర్వకారణమని మండల విద్యాశాఖాధికారి పత్తిపాటి నివేదిత హర్షం వ్యక్తం చేస్తూ, అవార్డులు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముత్తమాల సురేష్, ముక్కారపు భూలక్ష్మి, ఎర్ని నాగరాజు బి. రాంబాబు వి. శ్రీనివాసరావు షేక్. ఖాజాబీ పి. రాము జి. సుందర్, రమేష్ హనుమంతరావు, పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం

- **ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు**





**నెలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి:**
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 23 న జరుపుకుంటారు.ఎందుకు ఏప్రిల్ 23?ఈ తేదీకి చాలా ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాత రచయితలు కొందరు ఈ తేదీన మరణించారు లేదా జన్మించారు.- విలియం షేక్స్పియర్ - 1616 ఏప్రిల్ 23న మరణించారు.- మిగెల్ డి సెర్వాంటెస్ - 1616 ఏప్రిల్ 22న మరణించారు, 23న ఖననం చేశారు. ఆయన రాసిన డాన్ క్విక్సోట్ ప్రపంచ సాహిత్యంలో మొదటి ఆధునిక నవలగా చెబుతారు.- ఇంకా గార్సిలాసో డి లా వేగా లాంటి రచయితలు కూడా ఈ రోజే మరణించారు.అందుకే పుస్తకాలను, రచయితలను గౌరవించడానికి ఈ రోజును ఎంచుకున్నారు. ఎవరు ప్రారంభించారు?1995లో యూనెస్కో - ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ,సాంస్కృతిక సంస్థ - ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. ఉద్దేశం1. పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడం: ముఖ్యంగా పిల్లలు, యువతలో చదివే అలవాటు పెంచడం.2. రచయితల హక్కులు: కాపీరైట్ గురించి అవగాహన కల్పించడం. రచయితలు రాసిన వాటికి వాళ్లకే హక్కు ఉంటుందని గుర్తు చేయడం.3. ప్రచురణ రంగం: పబ్లిషర్లు, పుస్తక విక్రేతలు, లైబ్రరీల పాత్రను గుర్తించడం.4. సంస్కృతి: పుస్తకాల ద్వారా వేర్వేరు సంస్కృతులను అర్థం చేసుకోవడం.స్పెయిన్‌లో సంప్రదాయంఈ దినోత్సవానికి మూలం స్పెయిన్‌లోని కాటలోనియా ప్రాంతం. అక్కడ ఏప్రిల్ 23న సెయింట్ జార్జ్ డే జరుపుకుంటారు. ఆ రోజు అబ్బాయిలు అమ్మాయిలకు గులాబీ పువ్వు ఇస్తే, అమ్మాయిలు అబ్బాయిలకు పుస్తకం బహుమతిగా ఇస్తారు. "గులాబీ, పుస్తకం" అనేది వాళ్ల సంప్రదాయం.ఏం జరుగుతుంది?- ప్రపంచవ్యాప్తంగా పుస్తక ప్రదర్శనలు, రచయితలతో ముఖాముఖి కార్యక్రమాలు- స్కూళ్లు, కాలేజీల్లో పుస్తక పఠన పోటీలు, క్విజ్‌లు- లైబ్రరీల్లో ప్రత్యేక కార్యక్రమాలు- ప్రపంచ పుస్తక రాజధాని: ప్రతి సంవత్సరం యునెస్కో ఒక నగరాన్ని "ప్రపంచ పుస్తక రాజధాని"గా ఎంపిక చేస్తుంది. 2025కు రియో డి జనీరో, 2026కు రాబత్ ఎంపికయ్యాయి.భారతదేశంలో: నేషనల్ బుక్ ట్రస్ట్, సాహిత్య అకాడమీ లాంటి సంస్థలు పుస్తక మేళాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

## సిపిఎం సీనియర్ కార్యకర్త శాఖా సభ్యుడు మృతి

- **రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నివాళి.**



**చింతకాని ఏప్రిల్ 22ప్రజా జ్యోతి ప్రతినిధి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన ఉంగుటూరి రమేష్ 45 సం బుధవారం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతదేహానికి రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాల వేసి పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ చిన్నతనం నుండి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సిపిఎం పార్టీ కార్యక్రమంలో చాలా చురుకైన వ్యక్తిగా పనిచేశాడని తెలిపారు పార్టీ కార్యక్రమాలలో తన వంతుగా పార్టీకి సహకరిస్తూ ముందుండేవాడని అలాంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమని కొనియాడారు. రమేష్ కుటుంబానికి పార్టీ ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దిల డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు సీనియర్ నాయకులు కొండ్రు జానకి రామయ్య కొత్తపల్లి వెంకటేశ్వర్లు సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మి మండల నాయకులు అచ్చయ్య కాటబత్తిని వీరబాబు నున్న రామకోటయ్య నెల్లూరు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ సామినేని సామ్రాజ్యం పార్టీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

## ఈసీఆర్ లో చింతకాని భేష్

**చింతకాని ఏప్రిల్ 22ప్రజా జ్యోతి ప్రతినిధి :** విద్యాభివృద్ధి లో చింతాకాని మండలంలో మంచి ఫలితాలు సాధిస్తుందని కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి అన్నారు. ఈసీఆర్ లో మంచి ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఈసీఆర్ తో పాటు విద్యార్థుల హాజరు వంటి అంశాల్లో వంద శాతం పూర్తి చేసి జిల్లా లోనే చింతకాని ప్రధమ స్థానం లో ఉందని కొనియాడారు. ఎంఈవో రామారావు, పందిళ్లపల్లి, కొదుమూరు(ఎస్సీ) రామకృష్ణాపురం,నాగలింగం, ప్రొద్దుటూరు పాఠశాలల ఉపాధ్యాయుల ను కలెక్టర్ సన్మానించారు. కార్య క్రమం లో అధనపు కలెక్టర్ శ్రీజ,డిఇఒ దీక్షా రైనా పాల్గొన్నారు.




## ప్రధానోపాధ్యాయులు ఆర్వి సత్యనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం





**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి వెంకట సత్యనారాయణ ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఈరోజు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆర్ బ్రహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు మధిర మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ మురళీమోహన్ మాట్లాడుతూ ఆర్వి సత్యనారాయణ గత 28 సంవత్సరములుగా తాను పనిచేసిన అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలుపుకొని పోయి పాఠశాలల అభివృద్ధికి కృషి చేసారని వృత్తి పట్ల నిబద్ధత అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులని ఎంతోమంది విద్యార్థులను ఉన్నతలగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆర్ వి సత్యనారాయణ దంపతులను కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, ఉపాధ్యాయులు పూల మాలలు శాలువాలతో ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్వి సత్యనారాయణ కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని వారి భావి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షించారూ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు, పి ఆర్ టి యు మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్ కృష్ణమోహన్ కెవిఎస్ చలపతిరావుమధిర మండలం మాజీ విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్ పిఆర్టియు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలె సుధాకర్, యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షులు బి.నాగరాజు ఎస్ టి ఎఫ్ జిల్లా నాయకులు యరమల కోటా రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ గ్రామ పెద్దలు మువ్వా వెంకయ్య బాబు దొండపాటి సత్యనారాయణ దిరిశాల రాము ఉపాధ్యాయులు జిటి రామచంద్రారెడ్డి షేక్ మదార్ ఎండి జమీర్ వి.లక్ష్మారెడ్డి కె.సునీత వి.లక్ష్మీ ప్రసన్న అంగన్వాడీ టీచర్సత్యనారాయణ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.